

# మహాయోగం

బి.వి. రమణారావు

కళ్ళు తెరిచేటప్పటికి ఎదురుకుండా జానకిరాంగాడు కనబడేటప్పటికి గుండె ఝల్లుమంది. ఎవర్నయినా "ఇంక లాభంలేదు, బయట చాపవేసి పడుకోపెడదాం, సాయం పట్టండి" అనే సమయంలో వీడు మా కాలనీలో ఇళ్ళల్లో ప్రత్యక్షమవుతూ వుంటాడు.

అలాంటి నరరూప దుశ్శకునంగాడు కళ్ళబడగానే, నా ఇహలోక యాత్ర అంతమయ్యే క్షణాలు వొచ్చేసేయని అర్థమయింది. డాక్టర్ కూడా నా కళ్ళూ నాడీ మొహం పరిశీలించి పెదవి విరిచి 'ఈ ఘటాన్ని మళ్ళీ యింటి వరకూ మోసుకెళ్ళడమెందుకు! దగ్గర దారిని సరాసరి స్మశానానికి తీసుకుపోయి...అన్న భావం స్ఫురించేటట్లు నాకేసి చూసి మా ఆవిడతోనూ జానకిరాంతోనూ ఏదో గుసగుసలాడి నిష్క్రమించేడు. జానకిరాం మా ఆవిడకేసి 'ఏమంటావు?' అన్నట్లు చూసేడు.

"అలా వీల్లేదు అన్నయ్యగారూ! ఆచారం ప్రకారం యింటికి తీసుకెళ్ళడం ఏడవడం, వొచ్చిన ప్రతీ వాళ్ళతోనూ ఓసారి స్వరం కల్పి గొల్లుమనడం యధావిధిగా జరగవల్సిందే" అంది మా ఆవిడ కళ్ళు తుడుచుకుంటూ.

"సరే అయితే ఓ పని చెయ్యి. నువ్విప్పుడింటికెళ్ళి, తర్వాత యిబ్బంది పడకుండా, వేడి వేడిగా ఓ గ్లాసుడు మిరియాల పాలు తాగి, అక్కడ నలుగుర్నీ సమాయత్త పరచి, నువ్వో ఫ్లాస్కుతో నాకు కాఫీ పట్రా. వెళ్ళుతల్లీ! కంటతడిపెట్టేంలాభం! వాడు కళ్ళు తెరుస్తాడా, నోరు మెదుపుతాడా! వెళ్ళి పనిచూడమ్మా. తర్వాత తీరుబడిగా ఏడుద్దువుగానీ" అని ఓదార్చాడు జానకిరాంగాడు.

"అంతేనంటారా అన్నయ్యా!" అంది మా ఆవిడ జీరబోయిన గొంతుతో.

"అంతే తల్లీ! భవబంధాలు అలా భ్రమ కల్పిస్తాయి. మనతో వాడి పని ముగిసింది. ఇంక మనలో లేడు. వాడి దారి వాడు చూసు

3-5-96 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

## తారలు – చిలిపి కోరికలు





◐ ఆమని:– విలన్‌ని హీరో రేప్ చేయడం.

◐ మాలాశ్రీ:– నన్ను చూడగానే అబ్బాయిలు "బచావో, బచావో" అంటూ పరిగెత్తాలి.

◐ వాణీ విశ్వనాథ్:– గురువాయూరప్ప దేవుని కి ఉన్న పదహారువేల తొమ్మిదో భార్యగా వెళ్లాలని.

◐ మీనా:– బట్టతల కనిపిస్తే దానిమీద దరువెయ్యాలని.

◐ ఐశ్వర్య:– మగాడు పురుటి నెప్పులు పడు తుంటే చూడాలని.

◐ బాబూమోహన్:– "ఫెయిర్ అండ్ లవ్లీ" కేజీ ట్యూబులు మార్కెట్‌లో ప్రవేశపెడితే కొనాలని.

–పెన్మెత్స వర్మ.

కుంటున్నాడు. వెళ్ళి త్వరగా రా. నేనిక్కడే వుంటాను. తులసిదళం నా జేబులోనే వుంది. ఇక్కడ నీళ్ళున్నాయి. నువ్వొచ్చీలోగానే ఆ క్షణం వొస్తే తీర్థంతో వాడి పెదవులు తడువుతాను. వెళ్ళిరా. నువ్వింక గుండె రాయి చేసుకోవాలి" అని నచ్చచెప్పి పంపేసేడు.

నాకు నోరు పెగలడంలేదు. కాళ్ళూ చేతులు స్వాధీనంలో లేవు. అన్నీ గమనిస్తున్నాను. మా ఆవిడ వెళ్ళిపోయేక వీడు కుర్చీలో కూర్చున్న వాడల్లా నా వైపు వొంగి నా మొహంలోకి చూస్తూ "మార్నింగ్ వాక్‌కి రారా బాబూ! అని చిలక్కి చెప్పినట్టు చెబితే విన్నావా! కోరి చావు కొనితెచ్చుకున్నావు. దౌర్భాగ్యుడా!" అంటూ గొణిగేడు. నాకు వొళ్ళు మండిపోయింది.

"భగవంతుడా! నాకు ఏ కోరికా లేదు. ఈ తీతువు పిట్టగాడి చెంప ఛెళ్ళుమనిపించే శక్తిని ప్రసాదించి ఆ తర్వాత నన్ను తీసుకుపో" అని దైవ ప్రార్థన చేసి ఒక్కసారి నా శక్తినంతా పుంజుకున్నాను. నా కుడిచేతికి ప్రాణమొచ్చినట్టయింది. ఇంక ఆలస్యం చెయ్యలేదు. వాడి చెంపకి గురిచూసి ఒక్కసారి చెంప ఛెళ్ళుమనిపించి అలాగే ఎడం వైపుకి ఒరిగిపోయేను.

"హబ్బ! మొహం బద్దలైపోయిందండీ! ఏమిటీ అర్ధరాత్రి సరసం!" అని నా చేతిని నా మీదకి విసిరేసి మా ఆవిడ మొహం తడుముకుంటూ లేచినప్పుడు నాకు మెలకువొచ్చి కళ్ళు తెరిచేను. నేను బ్రతికే వున్నాను. ఇది కలన్నమాట! మైగాడ్!"

"ఏమిటలా గుడ్లు మిటకరిస్తూ చూస్తున్నారు!" అంది చిరాగ్గా.

"మ మంచినీళ్ళు..." అన్నాను మాట తడబడుతుండగా.

"మంచినీళ్ళు కావలిస్తే వెళ్ళి ఫ్రిజ్‌లోంచి తీసుకు తాగండి...ఏమిటీ వాలకం! లేవండి...మాట్లాడరేం! ఏమిటా వెర్రి చూపులూ!" అంటూ నా చెయ్యి పట్టుకుని లేపి కూర్చోపెట్టి, నా మొహంలోకి పరకాయించి చూసి గబగబా వెళ్ళి మంచినీళ్ళు తెచ్చి యిచ్చింది. తాగుతుంటే నా చేతిలో గ్లాసు వొణకడం నాతోబాటు మా ఆవిడ కూడా చూసింది. తాగేసి మాట్లాడకుండా పడుకున్నాను.

"ఏమిటలా వున్నారు? మాట్లాడరేం? నీరసంగా వుందా? గుండె దడగా వుందా? పీడకలొచ్చిందా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.

అఫ్‌కోర్స్ పీడకలే. అవునన్నాననుకోండి ఏం కలొచ్చిందని అడుగుతుంది. ఆ వివరాలన్నీ నా నోటితో చెప్పే కల అది! అంచేత నోరు మెదపకుండా పడుకున్నాను. మా ఆవిడ హాల్లో కెళ్ళి వాళ్ళ న్నయ్య డాక్టర్ కమలాకర్‌కి ఫోన్లో కుయ్యో మొర్రో అంది.

* * *

ఈ కాలనీలో చేరిన పదేళ్ళ నుంచీ ఆ జానకిరాంగాడు నాకు స్నేహితుడు. ప్రస్తుతం రిటైర్డ్ కాలేజీ ప్రిన్సిపాల్. మా కాలనీ వెల్‌ఫేర్ ఎసోసియేషన్ ప్రెసిడెంట్. పతంజలి తర్వాత యోగ శాస్త్రంలో తనే అథారిటీ అంటాడు. రిటైరయ్యే ముందుకాని, అవుతుండగాకాని, అయ్యేక కాని మా కాలనీయుల్ని దర్శించి మార్నింగ్ వాక్ ప్రక్రియలో ప్రవేశపెట్టడమే వాడి జీవిత పరమావధిగా పెట్టుకున్నాడు. ఆవిధంగా చాలామందితో పరిచయం పటిష్ఠమై స్నేహంగా మారడం ద్వారా గత నాలుగు సంవత్సరాలుగా మా కాలనీ సామ్రాజ్యంలో ఏక ఛత్రాధిపత్యం చలాయిస్తున్నాడు. దానివలన వొచ్చే ఆదాయం ఏమీ లేకపోయినా ప్రతీ యేటా మా ఎసోసియేషన్ ఆధ్వర్యంలో వెలువడే సోవనీర్‌లో విధిగా వాడి బయోడేటాతో ఫోటో ఒకటి, యోగశాస్త్రం మీద వాడు రాసిన వ్యాసం ఒకటి వుంటాయి.

పొద్దున్నే లేవడమంటే నాకు బద్ధకం. దానికి సాయం రెండు మూడు మైళ్ళు నడవడమంటే మరీను. అయినా మా ప్రక్కయింట్లో అద్దెకివున్న ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ మాట కాదనలేక కొన్నాళ్ళు మార్నింగ్ వాక్‌కి వెళ్ళేను. నాకు చిన్నప్పట్నుంచీ కుక్కలంటే భయం. ఎవరు ఆ దారిన వెళ్ళినా కిక్కురు మనకుండా వుండే కుక్కలు, వాటికున్న అతీంద్రియ జ్ఞానంతో నాకు భయమని గ్రహించి కళ్ళెర్రజేసి, చెవులు రిక్కపొడుచుకుని బొయ్యిమంటాయి. ఓ రోజున ఎదురుకుండా వొస్తున్న లారీ హెడ్‌లైట్లతో నా కళ్ళు చీకట్లు కమ్మగా రోడ్ ప్రక్కకొచ్చి చూసుకోకుండా అక్కడ పడుకుని వున్న కుక్కతోకని తొక్కాను. తోక తొక్కితే తోకతో కరుస్తుందా! కస్సున వాకాలు పిక్కని నోటితో పళ్ళు దిగేలాగ కరిచింది. పది రోజులు కడుపంతా ఇంజెక్షన్లతో జల్లెడ చిల్లుల్లా పొడిచేసేరు. దాంతో మార్నింగ్ వేకింగ్ అండ్ వాకింగ్‌కి ఉద్వాసన చెప్పేను.

ఈమధ్య మా కాలనీలో సదానందం అని ఓ పెద్దమనిషి యిల్లు కొనుక్కుని సెటిలయ్యాడు. మనిషి గుండు పిక్కలాగుంటాడు. వ్యాపారంలో బాగా సంపాదించి సినిమా థియేటర్ ఓ కొడుక్కీ, గేస్ సిలిండర్ ఏజన్సీ ఓ కొడుక్కీ అప్పజెప్పి తను మార్నింగ్ వాకర్స్‌ని జానకిరాంలాగ కర్మమార్గంలో కాకుండా జ్ఞాన మార్గంలో ప్రవేశపెట్టి ఉద్ధరించడానికి బద్ధ కంకణం కట్టుకున్నాడు. తను లోగడ ఇరాన్‌లో వుండగా వాత్స్యాయనుని కామసూత్రాలమీద పరిశోధనలు

సలేదుట. మా కాలనీలో సుమారు మూడువందల మంది పెద్దలు మార్నింగ్ వాకింగ్‌లో గ్రూపులు గ్రూపులుగా పాల్గొంటూ వుంటారు. ఆ వయస్సులో అభ్యాసం చేసే యోగాసనాలు ఏమీ లేకపోవడంవల్లా, యోగశాస్త్ర ప్రబోధనలపట్ల విసుగు జనించడం వల్ల కాలక్రమేణా మా కాలనీయులకి జానకిరామ్‌పట్ల గౌరవం సడలడం సహజ పరిణామం.

సదానందం మంచి మాటకారి. ప్రపంచం చూసినవాడు, వ్యాపార జ్ఞానమున్నవాడు ఈ పరిణామాన్ని సదవకాశంగా తీసుకుని ఒక్కొక్క వారం ఒక్కొక్క గ్రూపుతో చేరి నడుస్తూ తమ వ్యాపారరీత్యా చేస్తున్న సమాజ సేవతోబాటు తన పరిశోధనా ఫలితాలను వివరిస్తూ ఈ వయస్సులో ఆచరణయోగ్యం కాకపోయినా వాటిని వినేవా ఆవందిద్దామన్న కుతూహలం నడవరులలో కలిగించి వాళ్ళ మనస్సులను ఆకట్టుకోవడంలో విజయం సాధించేరు. సదానందం పాండిత్యంతో ఆకర్షితులైన భక్తుల ప్రోత్సాహంతో అతను కాలనీ ఎసోసియేషన్ ప్రెసిడెంట్ పదవికి నామినేషన్ పడేసేడు. పరిస్థితి గ్రహించిన జానకిరాం ఈ యేడు కూడా తమ నామినేషన్ పడేస్తే విజయావకాశాలున్నాయో లేవో తేల్చుకోడానికి, కాలనీ పెద్దల నాడి పరిశీలిద్దామని ప్రతి యింటికీ వెళ్ళి వాళ్ళ యోగక్షేమాలు కనుక్కునే ఉద్యమం ఈ మధ్య నిర్విరామంగా కొనసాగిస్తున్నాడు. ఆ సందర్భంలోనే పొద్దున్నే మా యింటికొచ్చేడు. మర్నాడు నామినేషన్ ఫారం దాఖలు చెయ్యడానికి ఆఖరి రోజు.

"నాకు అరవై నాలుగేళ్ళు. నేను యీ నాటికీ ఉక్కు ముక్కలాగ వుండటానికి కారణం ఏమిటంటావు?" అంటూ ప్రారంభించేడు.

"మార్నింగ్ వాక్" అన్నాను, వాడెందుకొచ్చేడో తెలుసు కనుక పైగా పొద్దున్నే వాడితో వాదించే ఓపికా టైమూ లేవు.

"ఈ రోజుల్లో హార్టెటాకొచ్చి జనం విపరీతంగా ఎందుకు చచ్చిపోతున్నారో తెలుసా?"

"మార్నింగ్ వాక్ చెయ్యక" అన్నాను నిజానికి హార్టెటాకొచ్చినా అది హార్టెటాకని తెలియనివాడు చావడు.

"నాలుగేళ్ళ క్రితం నాకు మైల్డ్ స్ట్రోక్ వొచ్చింది. పదిహేను రోజులు హాస్పటల్లో వున్నాను. బయట పడ్డాను. భయపడలేదు. ఇంక బ్రతికినన్నాళ్ళు బ్రతికున్న వాడిలాగ బ్రతకాలికాని బ్రతికీ చచ్చిన వాడిలాగ బ్రతక్కూడదనుకున్నాను. ఎవరికీ ఈ విషయం చెప్పలేదు. మార్నింగ్ వాక్ ప్రారంభించేను. ఎందుకయినా మంచిదని ఈమధ్యనే అన్ని టెస్ట్‌లూ చేయించేను. "నీ గుండె రాయిలాగుంది. మరో పదేళ్ళ వరకూ ఢోకా లేదు" అన్నాడు డాక్టర్ ఇవిగో రిపోర్ట్‌లు చూడు" అన్నాడు కవర్ తీస్తూ.

"అక్కర్లేదురా. నువ్వు చెబుతున్నావుగా!" అన్నాను. ఒకసారి హార్టెటాకొచ్చిన వాడికి గుండెలో "నేను హార్ట్ పేషెంట్‌ని, నేను హార్ట్ పేషెంట్‌ని" అన్న స్వరం నిరంతరం మారుమ్రోగుతూనే వుంటుంది. ఎప్పుడో మళ్ళీ వొస్తుంది. డాక్టర్ దగ్గరకెడతాడు, తర్వాత డయాగ్నొస్టిక్ సెంటర్ కెడతాడు. ఆపైన హాస్పటల్లో చేరతాడు. అక్కడ భూతాల్లాంటి యంత్రాలతో పరీక్షలు చేస్తారు. 'ఏంజియో ప్లాస్టీయా? బైపాస్ సర్జరీయా?' దానికయితే ఎంత ఖర్చు, దీనికెంత ఖర్చు, డాక్టరుల ఫీజెంత? బ్రతకడం ఖాయమా? బ్రతికించెయ్యాలి? పోతే నష్టమేమిటి? మొదలైన అంశాలమీద కూలంకషంగా చర్చలు కొనసాగిస్తూండగా పేషెంట్ సగం చస్తాడు. ఆపరేషన్ అయినవాడు, ఆయుర్దాయం వుంటే, ఆపరేషన్ చెయ్యకపోతే ఎన్నాళ్ళు బ్రతుకునో అన్నాళ్ళు బ్రతుకుతాడు. ఆయుర్దాయంలేనివాడు ఆపరేషన్ బాగానే జరిగినా ఈలోగా కిడ్నీ ఫంక్షన్ దెబ్బతిని పోయేడంటారు. ఇంతకీ జానకిరాంగాడికోసారి హార్టెటాకొచ్చినట్టు నాకు తెలియనే తెలియదు. మళ్ళీ ఏదో అనుమానమొచ్చి పరీక్షలు చేయించుకున్నాడన్నమాట.

"ఈ మార్నింగ్ వాక్ అన్నది ఒహో యోగం...." మళ్ళీ మొదలెట్టేడు.

"మార్నింగంటే ఏడు గంటలకి బయల్దేరకూడదూ?" అడిగేను.

"కూడదు. ఉదయం నాలుగు ఆరుగంటల మధ్య పూర్తవ్వాలి. అప్పుడు వాతావరణం ప్రశాంతంగా వుంటుంది. రోడ్‌మీద ట్రాఫిక్ వుండదు. డస్ట్ వుండదు. అంచేత శుభ్రమైన గాలి ఊపిరి తిత్తుల ద్వారా రక్త నాళాలలో ప్రవేశించి అందులోని ప్రాణవాయువు రక్తాన్ని క్షాళన చేస్తుంది"

"అంత పొద్దున్నే కష్టం నేను రాలేను" అన్నాను వీడి పీడ వొదిలించుకుందామని. వీడొస్తే ఓ పట్టాన భావకవిలాగ వొదలడు.

"కష్టమేమరి. అందుకే పట్టుదలుండాలి. లేకపోతే అన్నీ అవరోధాలే."

"ఉన్నది ఒకటే అవరోధం. మెలుకువ రాదు. అలారం పెట్టుకున్నా లేవడానికి బద్ధకం. అనుభవంతో చెబుతున్నాను. నన్ను బాధపెట్టకు" అంటూ ప్రాధేయ పడ్డాను.



## సల్మాన్ 'ప్రేమాలయం

భారత, పాకిస్తాన్‌ల మధ్య ఓ సినీ చరిత్రాత్మక ఒప్పందం జరగబోతోంది. దీనిపై మన దేశం తరఫున సల్మాన్‌ఖాన్, పాకిస్తాన్ తరఫున సోమీ ఆలీ సంతకాలు చేయబోతున్నారు. దేశాలకే గానీ మా ప్రేమకి హద్దులు లేవని చెబుతున్నది ఈ జంట. ఇదివరకు సంగీతతో ప్రేమాయణం లాంటిదే ఈ సోమీ ఆలీతో వ్యవహారం అని పలువురు అభిప్రాయపడుతున్నప్పటికి వారి గాఢ మైత్రి కొంచెం నమ్మకానికి తావిస్తోందని మరికొందరు చెబుతున్నారు. ఇదివరకు సంగీతా వల్ల వచ్చిన గుణపాఠం ఈ సోమీ అలీతో తిరగబెట్టకూడదని పత్రికలవారికి, మిత్రులకి తెలియకుండా జాగ్రత్త పడుతున్నాడు సల్మాన్. అతగాడి తరఫున పెద్దలు మాత్రం సోమీ ఆలీ వ్యవహారాలు కని పెడుతూ సాధ్యమైనంతవరకు ఈ జంటను విడగొట్టాలని ప్రయత్నిస్తున్నట్టు భోగట్టా!

— ఫణిమోహన్

" 'అదే కదా నేనూ చెబుతూంట!' పొద్దున్నే ఒక కేకెయ్యండి, వెంటనే లేచొస్తాను' అంటారెందరో మహానుభావులు. సరేకదా అవి పొద్దున్నే వాళ్ళిళ్ళకెళ్ళి పేర్లెట్టి పిలిచేవాణ్ణి. లేచి వొస్తారా! కిటికీ తలుపులు తెరిచి "ఆయనకి ఒంట్లో బాగాలేదు, ఇవ్వాళ రాలేరు" అనో "రాత్రి లేటుగా పడుకున్నారు, పొద్దున్న లేపొద్దన్నారు" అనో వాళ్ళ శ్రీమతులు "చెయ్యి కాళీగా లేదు వెళ్ళిరా" అన్నంత మర్యాదగా ఫెడీలుమని నా మొహంమీదే కిటికీ తలుపులు మూసుకునేవారు. ఇటీవల ఈ మహత్తర యోగానికి భ్రష్టు పట్టింది. నీకు తెలిసే వుంటుంది."

"కుక్కల భయం" అన్నాను నా సహజ భయాన్ని బయటపెడుతూ. వీడు లేచేలాగ లేడని, అర్ధనిమీళిత నేత్రుడనై ఆవలింతలు కూడా మొదలెట్టేను.

"కుక్కలేం జేస్తాయి! ఒక్క తన్ను తన్నితే పరిగెడతాయి..." అన్నాడు కుక్కలేంజేస్తాయో వాడికేం తెలుసు!

"పైగా మన ఎసోసియేషన్ తరపున మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కి పిటిషన్ పెట్టేను. వాటినన్నింటినీ పట్టేసి మందుపెట్టి చంపేసేరు. ఇప్పుడా మందు పరీక్ష చెయ్యడానికి కావాలన్నా ఒక్క కుక్క కూడా దొరకడం లేదుట" అన్నాడు ధైర్యం చెబుతూ.

"రేపట్నుంచి యీవినింగ్ వాక్‌కి వెడతాను. తర్వాత నెమ్మది నెమ్మదిగా..."

"ఒరేయ్ మార్నింగ్ వాక్ ఒక మహాయోగం. ఉదయం బ్రహ్మ ముహూర్తంలో నడుస్తే ఇంద్రియాలు శాంతిస్తాయి. సర్వత్రా వ్యాపించివున్న ప్రణవ నాదం మన హృదయాల్లో ప్రకంపించడంవల్ల నిర్మలమైన భావాలు కలుగుతాయి" అన్నాడు వాడి యోగశాస్త్ర పాండిత్యాన్ని ప్రదర్శిస్తూ. ఇంతకీ నేను వేడి వేడిగా టిఫిన్ తినే యోగం లేనట్టుందీరోజున. టిఫిన్ చల్లారిపోతుంది త్వరగా తగులడమని తలుపుచాటు నుంచి మా ఆవిడ అప్పడే రెండుసార్లు పొంజ్ఞ చేసింది.

"ఉదయం నడవడమే యోగం అంటావు! అయితే నాకా యోగం లేదు. నన్ను బాధ పెట్టకు" అని కునికిపాట్లు వొస్తున్నట్టు నటిస్తూ సోఫామీద నడుం వాల్చేను.

"ఉదయం నడిచినంత మాత్రాన యోగం కాదు" యోగః చిత్తవృత్తి నిరోధకః" అన్నాడు పతంజలి. ఇంద్రియాల్ని అదుపులో పెట్టుకుని శాంత చిత్తంతో వుండటం యోగం. మరి అటువంటి సమయంలో ఇంద్రియాల్ని రెచ్చగొట్టే ఆ గేస్ సిలిండర్ల గాడి బూతు పురాణాలు వింటుంటే..." వాడి ధోరణి అర్ధమైపోయింది. పైగా ప్రెసిడెంట్‌గా నామినేషన్ పడెయ్యడానికొక్క రోజే టైముంది. అది గుర్తుకొచ్చి గుర్రుపెట్టడం మొదలెట్టేను.

"ఒరేయ్! ఒరేయ్! నేనొస్తాను. రోగాలు చెప్పి చెప్పి రావు. మన జాగర్తలో మనముండాలి. రేపొద్దున్నే లేపుతాను. రెడీగా వుండు" అన్నాడు నన్నోసారి కుదిపి లేపుతూ.

"సరే" అన్నాను మళ్ళీ యోగ నిద్రలోకి జారుకుంటూ. వాడు వెళ్ళిపోయాడు.

"సరే అన్నారు. రేపట్నుంచి మళ్ళీ కుక్కతోకలు తొక్కడానికి పొద్దున్నే బయల్దేరతారా! చస్తున్నాను. పొద్దున్నే నాలుగింటికి పాలవాడు, అయిదింటికి మీరు, ఆరింటికి పనిమనిషి...నాకు తలుపులు తియ్యడం వెయ్యడమే పని..." అంటూ సణుగుడు మొదలెట్టింది మా ఆవిడ.

## హైకూలు



చీకటి ముసురుతోంది
పిల్లలు వెళ్ళిపోయారు
పార్కు చిన్నబోయింది

సత్రం పాడుబడింది
మసిగీత బొమ్మలు
గోడల్ని ఆక్రమించాయి

పదే పదే వాన
చెరువు మీద
వల వేస్తోంది

ధాన్యం గుడి కట్టాను
పొద్దుటే మేలుకొలుపు
పిచుక కీచకీచ

చీకటి రాత్రి
చుక్కల ఆకాశం
చిల్లులు పడ్డ కంబళి.

-బి.వెంకటరావు

లేచిన వేళా విశేషం అనండి, ఈ మహాయోగాన్ని గురించి ఆ జానకిరాంగాడి ప్రబోధ ప్రభావమనండి– ఫలితం ఊరికే పోతుందా! నిన్న పొద్దున్న మా బాస్‌కి గుండె నెప్పొస్తే హార్టెటాకని హాస్పటల్లో ఎడ్మిట్ చేసినట్టు శుభవార్త తెలియగానే ఆఫీసువాళ్ళందరం సంతోషంతో పరవశించేం. అది గుండెపోటు కాదనీ గేస్ అని నిర్ధారించి సాయంత్రం యింటికి పంపించేరన్న దుర్వార్తతో మా గుండెలు చెరువయ్యేయి. ఆ దుఃఖం మరిచిపోడానికి క్లబ్ కెళ్ళి ఓ బేంక్ పోగొట్టుకుని అది రికవర్ చెయ్యడానికి రెండు గంటలు ఓవర్‌టైం ఆడి మరో బేంక్ సమర్పించుకుని యింటికొచ్చేను. ఆ దుర్దినం ప్రభావం పగలు చాలక రాత్రి కూడా విడిచిపెట్టకుండా పీడకల రూపంలో దర్శనమిచ్చింది. ఎంత భయంకరమైన పీడకల!

తెల్లారేక మా ఆవిడ చేసిన హడావిడికి కంగారుపడి మా బావమరిది వొచ్చి పరీక్షచేసి "అబ్బే! ఏం లేదు. బావగారికి ఒళ్ళు కొవ్వెక్కిందంతే. కొన్నాళ్ళు ఒంటిపూట భోజనం పెట్టు లేకపోతే పొద్దున్నే లేచి నాలుగు మైళ్ళు నడవమను" అన్నాడు.

ఇవ్వాళ పొద్దున్నే వొచ్చి జానకిరాం లేపుతానన్నాడు. రాలేదేం చెప్మా అని వాకబు చేస్తే నిన్నరాత్రి వాడికి మళ్ళీ హార్టెటాక్ అని అనుమానం వొస్తే వాళ్ళ వాళ్ళు హాస్పటల్లో చేర్చేరుట. ఇవ్వాళ వాడి నామినేషన్‌కి ఆఖరి రోజు. కొంపదీసి వాడికే ఆఖరి...పాపం శమించుగాక!